



చైతన్యపురి డివిజన్‌లో భారీ పాదయాత్రతో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి తదితరులు

# పురవీధులన్నీ గులాబీమయం..

- చివరి రోజున పెద్ద ఎత్తున ప్రచార బైక్ ర్యాలీ
- కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థన

హయత్‌నగర్, నవంబర్ 28: నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఓటరూ కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు గుడాల మల్లేశ్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు ఏర్పుల దేవ ప్రసన్నకుమార్ అభ్యర్థించారు. మంగళవారం హయత్‌నగర్‌లోని దసరా గుడి నుంచి పురవీధుల గుండా పద్మావతి కాలనీ, రాఘవేంద్రనగర్, భాగ్యలత కాలనీ, సుభద్రానగర్, శారదానగర్, ద్వారకామయి నగర్, హైకోర్టు కాలనీ, హుడా సాయినగర్ కాలనీ, ఆటోసాయినగర్, సుష్మాసాయినగర్, కమలానగర్, ఆంధ్రకేసరినగర్ కాలనీల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో మరింత అభివృద్ధి కోసం కారు గుర్తుకు ప్రతిఓటరూ ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దీపావళి శ్రావణ్ కుమార్, దీపావళి శ్రీకాంత్, భాస్కర్ గుప్తా, మహేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధికి పట్టం కట్టండి..

చంపాపేట, నవంబర్ 28: అభివృద్ధికి పట్టం కట్టాలని బీఆర్ఎస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ తెలిపారు. మంగళవారం కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా చంపాపేట డివిజన్ పరిధిలోని బైరమాల్‌గూడ శక్తి హనుమాన్ ఆలయం నుంచి సుమారు 1000 మందితో బైరమాల్‌గూడ ఓల్డ్ విలేజీ, సాయినగర్, బైరమాల్‌గూడ చౌరస్తా, డిఫెన్స్ కాలనీ, మాధవనగర్, దుర్గానగర్, శ్రీనిధికాలనీ, హనుమాన్ నగర్, క్రాంతినగరర్, పద్మానగర్, న్యూ పద్మానగర్ కాలనీల మీదుగా చంపాపేట మారుతినగర్ దుర్గాభవానీనగర్, ఎస్‌జీఆర్ కాలనీ, రాజిరెడ్డి నగర్‌లో భారీగా ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్, మహిళా వింగ్ అధ్యక్షురాలు శాగ రోజారెడ్డి, ఎల్బీనగర్ యూత్‌వింగ్ అధ్యక్షుడు రవి ముదిరాజ్, డివిజన్ యూత్‌వింగ్ అధ్యక్షుడు గండికోట శ్రీనాథ్, పార్టీ సీనియర్ నేతలు గోగిరెడ్డి అంజిరెడ్డి, సుంకోజు కృష్ణమాచారి, ఓరుగంటి వెంకటేశంగౌడ్, నాయకులు ఎలిమినేటి నిషీకాంత్‌రెడ్డి, గోకుల్ సరోజ, రమాదేవి, లక్ష్మి, రజిని, వసంతరెడ్డి, కవిత, విజిత, టవర్ శ్రీను, శివగౌడ్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

### జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం..

మన్సూరాబాద్, నవంబర్ 28: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా మన్సూరాబాద్ డివిజన్ పరిధి సీఆర్ ఎన్‌క్లేవ్, శైలజాపురికాలనీల్లో మంగళవారం మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఐదు సంవత్సరాల్లో వేలాది కోట్లతో ఎల్బీనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు పూర్తిస్తాయిలో మౌలిక వసతులు కల్పించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురుషోత్తంరెడ్డి, టంగుటూరి నాగరాజు, పోచబోయిన జగదీశ్‌యాదవ్, సిద్దగౌని నర్సింహ గౌడ్, నాంపల్లి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### నాగోల్‌లో జోరుగా ప్రచారం..

నాగోల్ డివిజన్ పరిధి సెవెన్‌హిల్స్‌కాలనీలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కత్తుల రాంబాబు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీశ్‌యాదవ్, భాస్కర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎల్బీ నగర్ ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో..

ఎల్బీనగర్, నవంబర్ 28: బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కొత్తపేట డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొత్తపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాల వేసి ఇంటింటికి వెళ్లి సుధీర్‌రెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక నాయకులు జోగు రాములు, ఆడాల రమేశ్, మల్లెపాక యాదగిరి, రుద్రాల స్వామి, కడారి పెంటయ్య, కొమ్ము బాబు, కంతం శ్రీనివాస్, ఏర్పుల గాలయ్య, ఏర్పుల యాదయ్య, డప్పు వినోద్, బాలాజీ గైక్వాడ్, జోగు కృష్ణ, కొంగర మహేశ్, జలందర్, ప్రమీల, శోభారాణి, నిర్మల, అనిత, పద్మ, విజయలక్ష్మి, మోరు సురేశ్, రామకృష్ణ, బాల నర్సింహ, శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొత్తపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు



కొత్తపేట డివిజన్‌లో చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా ర్యాలీలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, లింగాల రాహుల్ గౌడ్ తదితరులు



గడ్డిఅన్నారం డివిజన్‌లో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు భవానీప్రవీణ్ కుమార్, జక్కల శ్రీశైలం యాదవ్, బిచినేపల్లి వెంకటేశ్వర్‌రావు తదితరులు



శైలజాపురికాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, తదితరులు



సెవెన్‌హిల్స్‌కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కత్తుల రాంబాబు